నేటి దినపత్రిక
సూర్య
తూర్పు గోదావరి
శుక్రవారం | జులై 5, 2019 | పేజీలు 8

# అనూరాధకు జెఎన్టీయుకె పిహెచ్‌డి



మేజర్‌న్యూస్, కాకినాడ : విశాఖపట్నం గీతమ్స్ డీమ్డ్ యూనివర్శిటీలోని గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ సిఎస్ఈ విభాగం నందు అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా విధులు నిర్వర్తిస్తున్న ఎస్.అనురాధకు జెఎన్టీయుకె పిహెచ్‌డి ప్రధానం చేసింది. పరిశీలకుల బృందం సిఫార్సు మేరకు ఎస్.అనురాధ సిద్ధాంత వ్యాసం "ఎనాలిసిస్ అండ్ డెవలప్‌మెంట్ ఆఫ్ నాయిస్ రిమూవల్ ఆల్గోరిథమ్స్ ఫర్ పర్థర్ మెడికల్ ఇమేజ్ ఎనాలిసిస్ యూజింగ్ మిక్చర్ మోడల్స్" జెఎన్‌టియుకె అధికారులచే ఆమోద ముద్ర పొందినది. ఈమెకు పిహెచ్‌డి 'డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ' అవార్డు కంప్యూటర్ సైన్స్ & ఇంజనీరింగ్ విభాగంలో లభించినది. ఎస్.అనురాధ తన సిద్ధాంత వ్యాసాన్ని కాకినాడలోని జెఎన్‌టియుకె యూనివర్శిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ కాకినాడ (యుసిఇకె) సిఎస్ఈ విభాగం ప్రొఫెసర్ డా.సిహెచ్.సత్యనారాయణ ఆధ్వర్య పర్యవేక్షణలో సమర్పించారు.